


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక · PEN POWER TELUGU DAILY · ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 11 సంచిక : 5 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 11 సెప్టెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 5 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED FROM : VISAKHAPATNAM WED 11 SEPTEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




## అదే జరిగి ఉంటే లక్షల మంది ప్రాణాలు పోయేవి: అనిత

- ప్రకాశం బ్యారేజీకి బోట్లు కొట్టుకొచ్చేటట్టు చేశారన్న అనిత
- ప్రజల ప్రాణాలు తీసేందుకు కూడా సిద్ధమయ్యారని మండిపాటు
- అలాంటి వారిని దేశద్రోహులుగా పరిగణించాలని వ్యాఖ్య

**పెన్ పవర్,విశాఖపట్నం:** ప్రకాశం బ్యారేజీకి బోట్లు కొట్టుకు రాలేదని, కొట్టుకు వచ్చేటట్టు చేశారని ఏపీ హెూం మంత్రి అనిత అన్నారు. బ్యారేజీని ఢీకొన్న ఐదు బోట్లు ప్రమాదవశాత్తు రాలేదని... ఇది మేన్ మేడ్ ఇన్సిడెంట్ అని చెప్పారు. తొలుత బోట్లు కొట్టుకొచ్చాయనే అనుకున్నామని... కానీ ఘటనపై విచారణ జరిపించిన తర్వాత షాకింగ్ విషయాలు తెలిశాయని అన్నారు.
చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు కుట్ర చేశారని... ఇందులో భాగంగా విధ్వంసం సృష్టించేందుకు, ప్రజల ప్రాణాలు తీసేందుకు కూడా వాళ్లు సిద్ధమయ్యారని... అలాంటి వాళ్లను దేశద్రోహులుగా పరిగణించాలని అన్నారు. ప్రజలను ఇబ్బంది పెట్టాలని ఎవరనుకుంటున్నారనే విషయంపై ప్రజలు కూడా చర్చించుకోవాలని సూచించారు.
సాధారణంగా బోట్ల వెయిట్ ని, సైజును బట్టి వాటిని కడతారని... పెద్ద బోట్లను ఐరన్ వైర్లతో కడతారని అనిత చెప్పారు. చిన్నచిన్న బోట్లను కూడా ఒకదానికొకటి కట్టరని... ఎందుకంటే ఒకటి కొట్టుకుపోతే మిగిలినవి కూడా కొట్టుకుపోతాయని అన్నారు. అలాంటిది 40 నుంచి 50 టన్నుల బరువుండే మూడు పెద్ద బోట్లను నైలాన్ తాడుతో కట్టారని చెప్పారు. ఉద్ధండరాయునిపాలెం రేవులో ఉండాల్సిన

మిగతా 2లో

# వరద పోటు.. అంతులేని నష్టం



**పెన్ పవర్,విజయవాడ:** పది రోజులు వ్యవధిలో ఏపీలోని పద్నాలుగు జిల్లాలను ప్రకృతి వైపరీత్యం దెబ్బతీసింది. ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలపై మున్నేరు, బుడమేరు, రామిలేరు, తమ్మిలేరు, ఎర్రకాలువ విరుచుకు పడితే.. ఈ ఏర్లన్నీ ఇప్పుడు కొల్లేరును చుట్టుముట్టాయి. ఇక బుడమేరు, మున్నేరు వరద తాకిడి నుంచి బయట పడిన జనం.. వరదల్లోంచి ఎలా బయటపడతామో? బతుకులు గడిచేది ఎలా? అని ఆందోళన చెందుతున్నారు. కాగా, ఇప్పుడు వరద తగ్గిందని ఆనందం కంటే.. అయ్యో ఎలా కోలుకుంటామని అల్లాడిపోతున్నారు.

కళ్ల ముందే గూళ్లు చెదిరిపోయాయి. పొలాలు నీట మునిగాయి. పెంచుకున్న పశువుల మృతకళేబరాలు కనిపిస్తున్నాయి. వంతెనలు కొట్టుకుపోయాయి. రోడ్లు ధ్వంసమయ్యాయి. కరెంటు స్తంభాలు ఇళ్లపై కూలాయి. బెజవాడలో ఇప్పుడిప్పుడే జనం ఆకలి వెతల నుంచి కోలుకొంటున్నారు.

**– ఉత్తరాంధ్రకు వరద పోటు..**

బెజవాడ కోలుకుంది అనుకునే సమయంలోనే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలపై వరద పోటెత్తింది. భారీ వర్షాలకు వరద నీరు ఉప్పొంగడంతో రిజర్వాయర్ల గేట్లు తెరుచుకున్నాయి. వీటిల్లోని నీరు నదులకు ఎగబాకుతున్నాయి. ఈ సీజన్ లో కుంభ వృష్టి కురిసింది. తేరుకున్న తరుణంలో అపార నష్టం పలకరిస్తోంది. ఏపీలో ప్రస్తుతం వాన తెరిపించింది. వరద ప్రభావమూ తగ్గుముఖం పడుతోంది. ఇక అంతులేని నష్టం వెలుగు చూస్తోంది. వరద నష్టం అంతకంతకూ పెరుగుతోంది.

**వరదల నష్టంపై సర్కారు ప్రాథమిక అంచనా..**

భారీ వర్షాలు.. వరదలతో దెబ్బతిన్న తీరుపై ఏపీ ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసింది. దీని ప్రకారమే 6,882 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు కేంద్రానికి ప్రభుత్వం నివేదిక అందజేసింది. వ్యవసాయం, ఉద్యాన పంటలు సహా రోడ్లు, ఇతర ఆస్తి నష్టాలపై పూర్తిస్థాయి నివేదిక కోసం ఎన్యూమరేషన్ కొనసాగుతున్న తరుణంలో.. లెక్కతేలుతున్న నష్టాల వివరాలు ఇంకా అంతకంతకు పెరుగుతున్నాయి. ఇప్పటికే 46మంది చనిపోయారు.
వ్యవసాయ, ఆస్తి నష్టం అంచనాలు ఎక్కువే ఉన్నాయి. ప్రతి ఇంటికీ జరిగిన నష్టాన్ని లెక్కేస్తే వరద నష్టం భారీగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. 4.90 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. 49 వేల ఎకరాల్లో ఉద్యాన పంటలకు

మిగతా 2లో

- రోజు రోజుకూ పెరుగుతున్న నష్టం అంచనాలు
- అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్
- బుడమేరు ఉప్పొంగి బెజవాడ బేజారు
- వరదలతో ఇప్పటికే 46 మంది మృతి
- ఆస్తి, మౌలిక వసతుల నష్టం 8000 కోట్లకు పైగానే
- తాజాగా ఉత్తరాంధ్ర అతలాకుతలం
- వానల దెబ్బకు ధ్వంసమైన రహదారులు
- వేలాది ఎకరాల పంట పొలాలు నీటి పాలు
- ఏలేరు వరదతో కాకినాడ జిల్లాకు నష్టం ముప్పు
- మొత్తంగా 4.90 లక్షల ఎకరాల్లో పంటలకు నష్టం
- నష్టం అంచనాల్లో తలమునకలైన అధికారులు

## ప్రకాశం బ్యారేజీని బోట్లు ఢీకొట్టడం కుట్రే... వర్ల రామయ్య

- మీడియా సమావేశంలో టీడీపీ నేత వర్ల రామయ్య సంచలన ఆరోపణలు
- 20 లక్షల ఎకరాలకు సాగు నీటిని అందించే ప్రాజెక్టును కూల్చాలని చూశారంటూ వ్యాఖ్య
- ప్రస్తుతం పోలీసులు అదుపులో ఉన్నవారు పాత్రధారులు మాత్రమేనన్న టీడీపీ నేత
- అసలు సూత్రదారులను బయటకు రప్పించేవరకు పకడ్బందీగా దర్యాప్తు చేయాలని సూచన
- ఈ ఘటన ద్వారా మాజీ సీఎం జగన్ క్రిమినల్ మెంటాలిటీ మరోసారి బయటపడిందని విమర్శ



**పెన్ పవర్,విజయవాడ:** ప్రకాశం బ్యారేజీ గేట్లను బోట్లు ఢీకొన్న ఘటనపై అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదిక సమర్పించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో కుట్ర కోణం ఉందని అధికారులు నివేదికలో పేర్కొన్నారు. బ్యారేజీ గేట్లను ఢీకొన్న ఘటనలో దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు, ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గొల్లపూడికి చెందిన పడవల యజమాని ఉషాద్రిని, సూరాయపాలెం వాసి కోమటి రామ్మోహన్‌ను విజయవాడ పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం వారిని విజయవాడ కోర్టులో

మిగతా 2లో

## కోనసీమలో వెంటనే మొదలు పెట్టండి..



**- కోమసీమకు వరద ముప్పు..**

**పెన్ పవర్,విజయవాడ:** ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాల నేపథ్యంలో కాలువలు, డ్రెయిన్లు, చెరువులు, రిజర్వాయర్లు, ఏటి గట్ల పరిస్థితిపై ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాల నేపథ్యంలో కాలువలు, డ్రెయిన్లు, చెరువులు, రిజర్వాయర్లు, ఏటి గట్ల పరిస్థితిపై ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇరిగేషన్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న చెరువులు, రిజర్వాయర్లు, ఏటి గట్లు, కాలువలను వెంటనే గుర్తించాలని మంత్రి నిమ్మల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. యుద్ధప్రాతిపదికన గండ్ల మరమ్మతు పనులు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగకుండా ప్రణాళిక సిద్ధం చేసి పనులు ముమ్మరం చేయాలని ఆదేశించారు. కాకినాడ జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్‌కు చరిత్రలో

మిగతా 2లో



## త్వరలోనే 'ఆపరేషన్ బుడమేరు'

**పెన్ పవర్, అమరావతి :** బుడమేరు ఆక్రమణలు తొలగింపుపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఆక్రమించుకుని ఉన్నవారికి తగు ప్రత్యామ్నాయం చూపించే తొలగిస్తామని తెలిపారు. బుడమేరు ఆక్రమణలు తొలగింపుపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు ఇచ్చారని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఆక్రమించుకుని ఉన్నవారికి తగు ప్రత్యామ్నాయం చూపించే తొలగిస్తామని తెలిపారు. ఇందుకు మనకున్న చట్ట నిబంధనలు సరిపోకపోతే, అవసరమైతే కొత్త చట్టం తెస్తామన్నారు. రేపు ఉదయానికల్లా విజయవాడ నగరంలో ఎలాంటి వరద నీరు లేకుండా చేస్తామన్నారు. ఇంటింటి నష్టం అంచనా

వివరాలు 2లో..

- మంత్రి నారాయణ
- బుడమేరులోని ఆక్రమణలు తొలగిస్తామన్న నారాయణ
- వరద బాధితులకు ఆహారం, తాగునీరు లోటు లేకుండా చూశామని వెల్లడి
- 77 వేల విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరించామన్న మంత్రి

## భూమివైపు దూసుకొస్తున్న భారీ గ్రహశకలం.. క్రికెట్ స్టేడియం కంటే పెద్దది: ఇస్రో చీఫ్

- 2029లో భూమికి సమీపం నుంచి ప్రయాణించనున్న అపోఫిస్ అనే గ్రహశకలం
- దీనిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు చెప్పిన ఇస్రో చీఫ్ సోమనాథ్
- భూమికి పొంచివున్న ముప్పుని నివారించేందుకు ఏ దేశానికైనా సహకరిస్తామని వెల్లడి



**పెన్ పవర్,విజయవాడ:** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం కంటే పెద్దగా ఉన్న ఒక భారీ గ్రహశకలం భూమి వైపు దూసుకొస్తోందని, దీనిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్టు ఇస్రో చీఫ్ డా.ఎస్ సోమనాథ్ వెల్లడించారు. ఈ ఆస్టరాయిడ్ పేరు 'అపోఫిస్' అని, ఏప్రిల్ 13, 2029న ఇది భూమికి అతి సమీపం నుంచి ప్రయాణించనుందని చెప్పారు. భూమికి 32,000 కిలోమీటర్ల ఎత్తులో వెళ్తుందని, అంటే భారత జియోస్టేషనరీ శాటిలైట్స్ పరిభ్రమించే కక్ష్యల కంటే దగ్గరగా ఈ ఆస్టరాయిడ్ ప్రయాణించే అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఇక పరిమాణం పరంగా చూస్తే ఇంత పెద్ద గ్రహశకలం గతంలో ఎప్పుడు భూమికి ఇంత సమీపం నుంచి వెళ్లలేదని వివరించారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ క్రికెట్ స్టేడియం

వివరాలు 2లో..

## కారు.. బేజారు! షెడ్డుకు క్యూ కడుతున్న బండ్లు



**పెన్ పవర్,విజయవాడ:** ఏపీలోని విజయవాడలో వరద బీభత్సానికి కార్లు పెద్ద సంఖ్యలో దెబ్బతిన్నాయి. కృష్ణమ్మ మహెూగ్రరూపం, బుడమేరులో ఊహించని వరదకు ఇంటి సెల్లార్లోనే కాకుండా రోడ్డుపక్క పార్కు చేసిన కార్లు కూడా తలకిందులయ్యాయి. వరద తగ్గుముఖం పట్టడంతో దెబ్బతిన్న కార్లను షోరూమ్‌ల వద్దకు తీసుకొచ్చి సర్వీసింగ్ చేయించేందుకు యజమానులు నానాయాతన పడుతున్నారు. ఒక్కో కారుకు కనిష్ఠంగా 70 వేల నుంచి 1 లక్షకు పైగా ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. 12 లక్షల నుంచి 1 కోటి వరకు కొనుగోలు చేసిన కార్లలో కొన్నింటికి కనీస రీసేల్ ధర కూడా వచ్చేలా లేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు.

**– వేలాదిగా దెబ్బ తిన్న కార్లు..**

విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో ఎటు చూసినా వాహనాలు రోడ్లపై చెల్లాచెదురయ్యాయి. నీటి ప్రవాహానికి పార్కింగ్ చేసిన వాహనాలు కూడా కొట్టుకుపోయాయి. మరికొన్ని కాల్వల్లో బోల్తాకొట్టాయి. ఇంకొన్ని తలకిందులై నీటమునిగిపోయాయి. నీటి ఉధృతి తగ్గి.. సాధారణ పరిస్థితులు నెలకొంటున్న తరుణంలో వాహనదారులు కార్లను షోరూమ్‌లకు

మిగతా 2లో

- వరదలతో వాహనదారులకు తప్పని కష్టాలు
- భారీ వర్షాలు మోసుకొచ్చిన తీవ్ర నష్టాలు
- రిపేర్‌కు క్యూ కడుతున్న వాహనాలు
- ఒక్కో కారుకు కనిష్ఠంగా 70వేల ఖర్చు
- కోట్లు ఖరీదు చేసే లక్జరీ కార్లకు కష్టకాలం
- పడిపోయిన రీసేల్ వ్యాల్యూ
- జేబులు తడుముకుంటున్న యజమానులు

## బ్యారేజీ వద్ద పడవల తొలగింపు పని ప్రారంభం

- ప్రకాశం బ్యారేజి వద్ద గేట్లను ఢీకొట్టిన బోట్లు
- గేట్ల వద్దే చిక్కుకుపోయిన బోట్లు
- క్రేన్ల ద్వారా వాటిని తొలగించే యత్నం



**పెన్ పవర్,విజయవాడ:** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కృష్ణమ్మ ఎగువ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున వచ్చిన వరదల్లో బ్యారేజీ వద్దకు కొట్టుకువచ్చిన పడవుల తొలగింపు కార్యక్రమాన్ని అధికారులు ముమ్మరం చేశారు. ఈనెల 1వ తేదీన సుమారు

వివరాలు 2లో..

## ప్రహసనంగా మారతున్న ఫ్రీ ఇసుక

- నాయుడు కళ్లు కప్పి మరీ టీడీపీ నేతలు అడ్డంగా దోపిడీ
- ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో ఇదే చర్చనీయాం
- చంద్రబాబు దగ్గర ఫీల్ గుడ్ ఫ్యాక్టర్‌ను క్రియేట్ చేస్తున్నారు
- ఉచిత ఇసుకను టీడీపీ నేతలు సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి




## ఆస్ట్రేలియా కీలక నిర్ణయం.. పిల్లలు సోషల్ మీడియా ఉపయోగించకుండా నిషేధం!



**పెన్ పవర్, ఆస్ట్రేలియా:** సోషల్ మీడియా వినియోగం పిల్లలను తప్పుదోవ పట్టిస్తోందని భావించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. పిల్లలు సోషల్ మీడియాను ఉపయోగిం చకుండా నిషేధిస్తున్నట్లు ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ మంగళవారం ప్రకటించారు.సోషల్ మీడియా, ఇతర సంబంధిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేయడానికి కనీస వయస్సును అమలు చేయడానికి ప్రభుత్వం ఈ ఏడాది ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెడుతుందని ప్రధాని పేర్కొన్నట్లు జిన్హువా వార్తా సంస్థ పేర్కొంది."సోషల్ మీడియా సామాజిక హాని కలిగిస్తోందని మాకు తెలుసు. ఇది పిల్లలను నిజమైన స్నేహితులు, నిజమైన అనుభవాల నుండి దూరం చేస్తోంది" అని ప్రధాని ఆంథోనీ అల్బనీస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## చంద్రబాబు పీఎస్ శ్రీనివాస్ పై సస్పెన్షన్ ఎత్తివేత..

- సస్పెన్షన్ కాలం ఆన్ డ్యూటీగా మార్పు
- ఎన్నికలకు ముందు పెండ్యాలను సస్పెండ్ చేసిన గత వైసీపీ ప్రభుత్వం
- చంద్రబాబు వద్ద 15 ఏళ్లకు పైగా పీఎస్ గా పని చేసిన పెండ్యాల
- శ్రీనివాస్‌ను ప్లానింగ్ శాఖలో అసిస్టెంట్ సెక్రటరీగా నియమించిన ప్రభుత్వం



**పెన్ పవర్,విజయవాడ:** గత టీడీపీ ప్రభుత్వంలో సీఎం చంద్రబాబుకు పీఎస్ గా వ్యవహరించిన పెండ్యాల శ్రీనివాసరావుపై ఉన్న సస్పెన్షన్ ను ఏపీ ప్రభుత్వం ఎత్తివేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనపై ఉన్న విచారణను సైతం ఆపేశారు. సస్పెన్షన్ కాలాన్ని ఆన్ డ్యూటీగా పరిగణించాలని ఉత్తర్వులు జారీ చేశారు. చంద్రబాబు పీఎస్ గా 15 ఏళ్లకు పైగా పెండ్యాల పని చేశారు. వైసీపీ హయాంలో 4 సార్లు ఆయన సీఐడీ విచారణను ఎదుర్కొన్నారు. 2023 సెప్టెంబర్ 29న అప్పటి వైసీపీ ప్రభుత్వం పెండ్యాల శ్రీనివాస్ ను సస్పెండ్ చేసింది. 2023 అక్టోబర్ 26న ఆయనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది. విధులకు గైర్హాజరు అయ్యారని, అనుమతులు లేకుండానే దేశాన్ని విడిచి విదేశాలకు వెళ్లారని ఆయనపై అభియోగాలు మోపారు. ఈ క్రమంలో, 2024 జనవరి 8న పెండ్యాల శ్రీనివాస్ పై విచారణ జరిపేందుకు విచారణాధికారిని నియమించారు. 2024 ఆగస్ట్ 1న విచారణాధికారి తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు. శ్రీనివాస్ పై ఉన్న అభియోగాలు

మిగతా 2లో

# టీమిండియా వైస్ కెప్టెన్‌గా బుమ్రా? అసలు వివాదానికి కారణం ఇదే..



జస్ప్రీత్ బుమ్రా స్థాయి ఏమాత్రం తగ్గలేదు లేదా అతని పాత్రకు ఎటువంటి ఢోకా లేదు. గతంలో లాగానే భారత జట్టు బౌలింగ్ విభాగానికి అధిపతి. ఏళ్ల తరబడి చేస్తున్న పని భవిష్యత్తులో కూడా చేయాల్సిందే. ప్రాణాంతకమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించడమే ఈ టాస్క్. వైస్ కెప్టెన్సీ ఈ లక్ష్యానికి అడ్డుగా ఉండదు. అంటే, బుమ్రా వైస్ కెప్టెన్‌గా కొనసాగినా, చేయకపోయినా అతని పని మారదు. జస్ప్రీత్ బుమ్రా స్థాయి ఏమాత్రం తగ్గలేదు లేదా అతని పాత్రకు ఎటువంటి ఢోకా లేదు. గతంలో లాగానే భారత జట్టు బౌలింగ్ విభాగానికి అధిపతి. ఏళ్ల తరబడి చేస్తున్న పని భవిష్యత్తులో కూడా చేయాల్సిందే. ప్రాణాంతకమైన బౌలింగ్‌తో టీమిండియాను గెలిపించడమే ఈ టాస్క్. వైస్ కెప్టెన్సీ ఈ లక్ష్యానికి అడ్డుగా ఉండదు. అంటే, బుమ్రా వైస్ కెప్టెన్‌గా కొనసాగినా, చేయకపోయినా అతని పని మారదు.

బుమ్రాకు 31 ఏళ్లు నిండబోతున్నాయి. 2-3 సంవత్సరాలు హాయిగా ఆడతాడు. కానీ, రాబోయే 2-3 సంవత్సరాలలో మీరు అతను ప్రతి మ్యాచ్ ఆడటం చూడలేరు. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీపై దృష్టి పెట్టనున్నాడు. దీనికంటే ముఖ్యమైనది ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్. వచ్చే ఏడాది జూన్‌లో లార్డ్స్‌లో ఆడనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో తొలి రెండు ఫైనల్స్‌కు చేరిన తర్వాత కూడా భారత జట్టు విజయ కల నెరవేరలేదు. ఆ తర్వాత 2026లో టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. జస్ప్రీత్ బుమ్రా ఈ పెద్ద మ్యాచ్‌ల కోసం ఫిట్‌గా, తాజాగా ఉండటం చాలా ముఖ్యం. అందుకే అతను అన్ని మ్యాచ్‌లు ఆడుతూ కనిపించడు. అతను అన్ని మ్యాచ్‌లు ఆడనప్పుడు వైస్ కెప్టెన్సీ బాధ్యత ఎందుకు తీసుకోవాలి?

జస్ప్రీత్ బుమ్రా వైస్ కెప్టెన్ పాత్ర కంటే ఎక్కువ. అతను ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత ప్రాణాంతకమైన బౌలర్‌గా పేరుగాంచాడు. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో భారత నంబర్‌వన్ ఫాస్ట్ బౌలర్. ఓవరాల్ గా చూసినా.. అతని కంటే ఆస్ట్రేలియా ఆటగాడు జోష్ హేజిల్ వుడ్ మాత్రమే ముందున్నాడు. కాకపోతే బుమ్రాదే ఆధిపత్యం. ఈ జాబితాలో ఆర్ అశ్విన్ నంబర్ వన్ అని తెలిసిందే. బుమ్రా మూడో స్థానంలో ఉన్నాడు. బూమ్రాకు, హాజిల్‌వుడ్‌కి ఒకే రేటింగ్ పాయింట్ ఉంది. ఈ విషయం రోహిత్ శర్మకు తెలుసు. బుమ్రా ఉండటం ఎంత గొప్ప బలమో వారికి తెలుసు. అందుకే ఏ ఫార్మాట్‌లో ఉన్నా రోహిత్ శర్మ గుడ్డిగా నమ్ముతాడు. రోహిత్ శర్మ బుమ్రాకు కొంత బాధ్యతను అప్పగించడం చాలాసార్లు చూడొచ్చు. అతను దానికి అనుగుణంగా నడుచుకున్నాడు. కానీ తాజా ఉదాహరణ 2024 20 ప్రపంచ కప్ ఫైనల్ చూస్తే, ఇట్టే అర్థమవుతుంది.

# శుభమాన్ గిల్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన మరో బ్యూటీ..

భారత క్రికెట్ జట్టు యువ ఆటగాడు శుభ్‌మాన్ గిల్ తన ఆటతోపాటు వ్యక్తిగత జీవితం రెండింటికీ వార్తల్లో నిలుస్తున్నాడు. గిల్ క్రికెట్ ప్రపంచంలో ఫేమస్ అయితే, అతని వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడితే, శుభ్‌మన్ పేరు చాలా మంది అమ్మాయిలతో ముడిపడి ఉంది. కానీ, అతను తన రిలేషన్ గురించి ఎప్పుడూ బహిరంగంగా మాట్లాడలేదు. శుభ్‌మన్ గిల్ పేరు తరచుగా సారా టెండూల్కర్‌తో ముడిపడి ఉంటుంది.

భారత క్రికెట్ జట్టు యువ ఆటగాడు శుభ్‌మాన్ గిల్ తన ఆటతోపాటు వ్యక్తిగత జీవితం రెండింటికీ వార్తల్లో నిలుస్తున్నాడు. గిల్ క్రికెట్ ప్రపంచంలో ఫేమస్ అయితే, అతని వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడితే, శుభ్‌మన్ పేరు చాలా మంది అమ్మాయిలతో ముడిపడి ఉంది. కానీ, అతను తన రిలేషన్ గురించి ఎప్పుడూ బహిరంగంగా మాట్లాడలేదు. శుభ్‌మన్ గిల్ పేరు తరచుగా సారా టెండూల్కర్‌తో ముడిపడి ఉంటుంది. సారా, గిల్ తరచుగా సోషల్ మీడియాలో చర్చల్లోకి వస్తుంటారు. అదే సమయంలో, కొంతకాలం క్రితం గిల్ పేరు కూడా టీవీ నటి రిద్ధిమా పండిట్‌తో ముడిపడి ఉంది. ఇప్పుడు గిల్ పేరు మరో నటితో ముడిపడి ఉంది. ఈ నటి ఇటీవల గిల్‌కి 25వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. ఇది కాకుండా, కొంతకాలం క్రితం ఇద్దరూ కలిసి కనిపించారు. ఇదే ఫొటో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. %సెప్టెంబర్ 8న శుభ్‌మన్ గిల్ తన 25వ పుట్టినరోజు సెలబ్రేట్ చేసుకున్నాడు. ఆయన బర్త్ డే పార్టీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అందరూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో, నటి అవ్నీత్ కౌర్ కూడా





తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక కథనాన్ని పంచుకుంది. అందులో ఆమె గిల్‌తో కలిసి ఉన్న ఫొటోలో కనిపించింది. "శుభ్‌మాన్, పుట్టినరోజు శుభాకాంక్షలు. ఎందరో వ్యక్తులకు స్ఫూర్తినిస్తూ ఉండండి. నేను మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నాను" అంటూ రాసుకొచ్చింది. గత ఏడాది డిసెంబర్‌లో, శుభ్‌మన్ గిల్, అవ్నీత్ కౌర్ లండన్‌లో కొంతమంది స్నేహితులతో కలిసి కనిపించారు. అదే సమయంలో, ఇప్పుడు అవ్నీత్ పుట్టినరోజు శుభాకాంక్షలు డేటింగ్ పుకార్లు మొదలవుతున్నాయి. అయితే, ఈ విషయంపై శుభ్‌మన్ లేదా అవ్నీత్ కౌర్ ఎటువంటి ధృవీకరణ ఇవ్వలేదు.

# స్టార్ ప్లేయర్‌పై కన్నేసిన ఫ్రాంచైజీలు..?




జేమ్స్ ఆండర్సన్ ఆల్ టైమ్ గ్రేట్ బౌలర్. ఎందుకంటే, అండర్సన్ ఇంగ్లండ్ తరుపున 188 టెస్టు మ్యాచ్‌ల్లో 40037 బంతులు వేశాడు. మొత్తం 704 వికెట్లు తీశాడు. దీంతో టెస్టు చరిత్రలో అత్యంత వేగంగా వికెట్లు తీసిన బౌలర్‌గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన జిమ్మీ.. ఫ్రాంచైజీ లీగ్‌తో ఆడేందుకు యోచిస్తున్నాడు.

%ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడని అతికొద్ది మంది గొప్ప ఆటగాళ్లలో ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ ఒకరు. ఇంగ్లండ్ తరపున మూడు ఫార్మాట్లలో ఆడినప్పటికీ అండర్సన్ కేవలం ఐపీఎల్ పైనే దృష్టి పెట్టలేదు. ఐపీఎల్ వేలంలో పేరు నమోదు కాకపోవడం విశేషం.ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడని అతికొద్ది మంది గొప్ప ఆటగాళ్లలో ఇంగ్లండ్ పేసర్ జేమ్స్ ఆండర్సన్ ఒకరు. ఇంగ్లండ్ తరపున మూడు ఫార్మాట్లలో ఆడినప్పటికీ అండర్సన్ కేవలం ఐపీఎల్ పైనే దృష్టి పెట్టలేదు. ఐపీఎల్ వేలంలో పేరు నమోదు కాకపోవడం విశేషం.అయితే, ఇప్పుడు 17 ఏళ్ల తర్వాత జేమ్స్ అండర్సన్ పేరు ఐపీఎల్ వేలానికి నమోదయ్యే అవకాశం ఉంది. అది కూడా 42 ఏళ్లకే ప్రత్యేకం. అంటే, అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరైన అండర్సన్ ఫ్రాంచైజీ లీగ్‌తో ఆడాలని కోరుకుంటున్నాడు.అయితే, ఇప్పుడు 17 ఏళ్ల తర్వాత జేమ్స్ అండర్సన్ పేరు ఐపీఎల్ వేలానికి నమోదయ్యే అవకాశం ఉంది. అది కూడా 42 ఏళ్లకే ప్రత్యేకం. అంటే, అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరైన అండర్సన్ ఫ్రాంచైజీ లీగ్‌తో ఆడాలని కోరుకుంటున్నాడు.ఇంగ్లండ్‌లో జరిగిన హండ్రెడ్ లీగ్ సందర్భంగా మాట్లాడిన జేమ్స్ అండర్సన్, ఈ లీగ్‌లో ఒక బౌలర్‌కు 20 బంతులు మాత్రమే ఉంటాయి. ముఖ్యంగా మొదటి 20 బంతుల్లో బంతి స్వింగ్ అవుతుండడం గమనించాను. నేను కూడా చేయగలను అని చెప్పాను. దీని ద్వారా ఫ్రాంచైజీ లీగ్ ఆడాలనే కోరికను వ్యక్తం చేశాడు.ఇంగ్లండ్‌లో జరిగిన హండ్రెడ్ లీగ్ సందర్భంగా మాట్లాడిన జేమ్స్ అండర్సన్, ఈ లీగ్‌లో ఒక బౌలర్‌కు 20 బంతులు మాత్రమే ఉంటాయి. ముఖ్యంగా మొదటి 20 బంతుల్లో బంతి స్వింగ్ అవుతుండడం గమనించాను. నేను కూడా చేయగలను అని చెప్పాను. దీని ద్వారా ఫ్రాంచైజీ లీగ్ ఆడాలనే కోరికను వ్యక్తం చేశాడు.జేమ్స్ ఆండర్సన్ చేసిన ఈ ప్రకటన ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించింది. దీనికి ప్రధాన కారణం అండర్సన్ అనుభవమే. ఎందుకంటే, ఇంగ్లండ్ మాజీ పేసర్‌ను జట్టులోకి తీసుకుంటే యువకులకు మెరుగైన మార్గదర్శకత్వం లభిస్తుంది. అతను వేలంలో కనిపించకపోయినా, కొన్ని ఫ్రాంచైజీలు అతనిని బౌలింగ్ కోచ్‌గా తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.

జేమ్స్ ఆండర్సన్ చేసిన ఈ ప్రకటన ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించింది. దీనికి ప్రధాన కారణం అండర్సన్ అనుభవమే. ఎందుకంటే, ఇంగ్లండ్ మాజీ పేసర్‌ను జట్టులోకి తీసుకుంటే యువకులకు మెరుగైన మార్గదర్శకత్వం లభిస్తుంది. అతను వేలంలో కనిపించకపోయినా, కొన్ని ఫ్రాంచైజీలు అతనిని బౌలింగ్ కోచ్‌గా తీసుకోవడానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం.



# 'గాంధారి'గా తాప్సీ ప్రతీకార మిషన్

'హసీన్ దిల్‌రూబా' విజయం తర్వాత తాప్సీ పన్ను మరోసారి స్టార్ రైటర్ కనికా ధిల్లాన్‌తో కలిసి ఓ ప్రాజెక్ట్ కోసం పని చేస్తోంది. తాజాగా ఈ జోడీ 'గాంధారి' అనే కొత్త చిత్రాన్ని ప్రకటించింది. యాక్షన్-థ్రిల్లర్ విభిన్నమైన ప్రేమకథను ఆవిష్కరించనుందని చెబుతున్నారు. ఇది తల్లి బిడ్డల మధ్య ఉన్న గాఢమైన బంధం, శత్రువుపై ప్రతీకారం నేపథ్యంలో రక్తి కట్టించనుందిట. %కనికా ధిల్లాన్ రచించిన 'హసీన్ దిల్‌రూబా' ఫిల్మ్ ఫ్రాంచైజీలో ఇప్పుడు మరోసారి మరపురాని బోల్డ్ పాత్రలో కనిపించేందుకు తాప్సీ మరోసారి ఉత్సాహంగా బరిలోకొస్తోంది. గాంధారిగా కనికరంలేని సంకల్పంతో ముందడుగు వేస్తానని అంటోంది. ఇది గ్రిప్పింగ్ మిస్టరీ.. హై ఎనర్జీతో కూడుకున్న రివెంజ్ డ్రామాతో రక్తి కట్టిస్తుందని తెలుస్తోంది. గాంధారిగా తాప్సీ పన్ను మిషన్ ఏమిటన్నది తెరపైనే చూడాలి. ఈ మిషన్‌లో భయంకరమైన తల్లిగా తను కనిపించనుంది.మేటి రచయిత కనికా ధిల్లాన్‌తో తిరిగి కలిసి పని చేయడం గురించి మాట్లాడుతూ తాప్సీ పన్ను ఇలా అన్నారు. కనికా, నేను కలిసి ఒక చిత్రానికి పని చేయడానికి వచ్చినప్పుడు ఒక ప్రత్యేకమైన మ్యాజిక్ జరుగుతుందని తాప్సీ ఆనందంగా తెలిపింది. ఇంకా ఇతర వివరాలు వెల్లడిస్తూ.."గాంధారితో మేము 9 సంవత్సరాల క్రితం చేసిన దిల్ రుబాలోని గాంభీర్యాన్ని మరోసారి తెరపైకి తేవడానికి థ్రిల్లింగ్‌గా ఉన్నాం. ఇంతకాలం అలాంటి ఒక మంచి పాత్ర కోసం ఎదురు చూసాను. ఒక గూఢచారి తరహాలో ఘాఢత నిండిన పాత్ర కోసం ఇన్నాళ్లుగా వెతుకుతున్నాను. పగతో రగిలిపోయే తల్లిగా ప్రత్యేకత నిండిన పాత్రలో కనిపిస్తాను. ఇది శక్తివంతమైన కథనంతో బోల్డ్ అంశాలను స్పర్శిస్తుంది" అని తెలిపింది.

కనికా ధిల్లాన్ ఈ కొత్త ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. "మా చిత్రం ఫిర్ ఆయీ హస్సీన్ దిల్‌రూబా ప్రేక్షకుల నుంచి గొప్ప ప్రేమ ఆదరణను అందుకుంది. ఆ తర్వాత తాప్సీతో గాంధారి ప్రారంభించడం సృజనాత్మకమైన హోమ్‌కమింగ్‌గా అనిపిస్తుంది. ఈ చిత్రం ఒక తల్లి అచంచలమైన ప్రేమ, క్రూరత్వం అనే అంశాలతో రక్తి కట్టిస్తుంది. పులి పిల్లతో గొడవ పెట్టుకోకండి.. ఎందుకంటే ఆమె మిమ్మల్ని నాశనం చేస్తుంది! తాప్సీ - నేను మొదటిసారిగా ఒక ఆవేశపూరిత-రా-యాక్షన్ థ్రిల్లర్ కోసం కలిసి పని చేస్తున్నాం! ప్రతీకారం, విముక్తి కి సంబంధించిన శక్తివంతమైన కథను తెరపైకి తీసుకురావాలని ఉత్సాహంగా ఉన్నాం. నెట్‌ఫ్లిక్స్ సృజనాత్మక సరిహద్దులను అధిగమించడానికి ఈ కథనాన్ని దాని నిజమైన రూపంలో ప్రదర్శించడానికి మాకు స్వేచ్ఛను ఇచ్చింది. మన ప్రేక్షకులు ఈ భావోద్వేగంతో కూడిన, యాక్షన్‌తో కూడిన - థ్రిల్లింగ్‌గా సాగే గాంధారిని తెరపై ఆస్వాధించడానికి వేచి చూస్తారని భావిస్తున్నాం" అని అన్నారు.

# నాకు చిన్నప్పటి నుంచి అవి చాలా ఇష్టం.. రెజీనా కసాండ్రా వైరల్ స్టేట్మెంట్..



నాకు చిన్నప్పటి నుంచి అవి చాలా ఇష్టం.. రెజీనా కసాండ్రా వైరల్ స్టేట్మెంట్.. ఈ మూవీ సెప్టెంబర్ 13న థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతోంది. వరుస సినిమాలతో కుర్రకారుని ఉర్రూతలూగించిన రెజీనా కసాండ్రా ' ఉత్సవం' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధంగా ఉంది. దిలీప్ ప్రకాష్, రెజీనా కసాండ్రా లీడ్ రోల్స్ చేస్తున్న ఈ చిత్రానికి అర్జున్ సాయి దర్శకత్వ బాధ్యతలు వహించారు.హార్న్‌బిల్ పిక్చర్స్ బ్యానర్ పై సురేష్ పాటిల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రకాష్ రాజ్ , నాజర్, రాజేంద్రప్రసాద్, బ్రహ్మానందం కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటివరకు చిత్రం నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ మంచి పాజిటివ్ రెస్పాన్స్ సంపాదించడంతో చిత్రంపై బజ్ బాగా క్రియేట్ అయింది. కెరీర్ మొత్తం మీద సవాలు అనిపించిన పాత్ర ఇదే..! ఈ మూవీ సెప్టెంబర్ 13న థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతోంది. రిలీజ్ డేట్ దగ్గర పడడంతో చిత్ర బృందం ప్రమోషన్స్ పై జోరు పెంచింది. రెజీనా కసాండ్రా ప్రమోషన్స్ లో భాగంగా విలేకరులతో నిర్వహించిన సమావేశంలో సినిమాకు సంబంధించిన ఎన్నో ఇంట్రెస్టింగ్ విషయాలను పంచుకున్నారు.. 'ఉత్సవం'లో మిమ్మల్ని ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి ?, -డైరెక్టర్ అర్జున్ సాయి గారు ఈ కథ నెరేటివ్ చేసినప్పుడు వెరీ బ్యూటీఫుల్ గా అనిపించింది. ఈ కథలో సోల్ వుంది. నాటక రంగం గురించి ఆయన చాలా రిసెర్చ్ ఈ కథని రాసుకున్నారు. అలాగని ఇది సందేశాత్మక చిత్రం కాదు. అన్నీ కమర్షియల్ ఎలిమెంట్స్ వున్న రూటెడ్ స్టోరీ ఇది. అది నాకు చాలా నచ్చింది.

# ముంబైలో తారక్.. పాత జ్ఞాపకాల్లోకి ...



మళ్లీ ఇప్పుడు 'దేవర' కోసం తారక్ మళ్లీ ముంబైని రౌండప్ చేసినట్లు కనిపిస్తుంది. 'దేవర' ట్రైలర్ రిలీజ్ సందర్భంగా తారక ముంబైలో ఉన్న సంగతి తెలిసిందే. యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమా ప్రచార పరంగా తొలిసారి ముంబై వెళ్లింది 'ఆర్ ఆర్ ఆర్' రిలీజ్ సమయంలోనే. ఆ సినిమాని ముంబైలో పెద్ద ఎత్తున ప్రమోట్ చేసిన సంగతి తెలిసిందే. తారక్ తొలి పాన్ ఇండియా రిలీజ్ కావడంతో ఎంతో డెడికేట్గా పాల్గొన్నారు. టీవీ ఇంటర్వ్యూలు..వ్యక్తిగత ఇంటర్వ్యూ లూ..టాక్ షోలు...ఇలా ఒకటేంటి రామ్ చరణ్ తో కలిసి ముంబై మీడియాని షేక్ చేసాడు. తారక్ చలాకీ తనంతో ఆ షోలు ఎంతో గ్రాండ్ సక్సెస్ అయ్యాయి. ఆ తర్వాత మళ్లీ ముంబైకి వెళ్లింది లేదు. మళ్లీ ఇప్పుడు 'దేవర' కోసం తారక్ మళ్లీ ముంబైని రౌండప్ చేసినట్లు కనిపిస్తుంది. 'దేవర' ట్రైలర్ రిలీజ్ సందర్భంగా తారక ముంబైలో ఉన్న సంగతి తెలిసిందే. తారక్ ఫోటోలిప్పుడు నెట్టింట వైరల్ గా మారాయి. 'ఆర్ ఆర్ ఆర్' తో పాన్ ఇండియా లో అసాధారణ గుర్తింపు దక్కడంతో ప్యాన్ ఫాలోయింగ్ అంతకంతకు రెట్టింపు అయింది.- కెరీర్ మొత్తం మీద సవాలు అనిపించిన పాత్ర ఇదే..! జై ఎన్టీఆర్ అనే నినాదం ముంబైలో సైతం గట్టిగానే వినిపిస్తుంది. ఈ చిత్రాన్ని బాలీవుడ్ కరణ్ జోహార్ రిలీజ్ చేయడం కలిసొచ్చే అంశం. రిలీజ్ సమయంలో అతడి టాక్ షోలతో దేవరని ఈజీగా జనాల్లోకి తీసుకెళ్తాడు. పైగా హీరోయిన్ జాన్వీ కపూర్ కాబట్టి నార్త్ ఆడియన్స్ కి మరింత కిక్ దక్కుతుంది. ఇది ట్రైలరే. రిలీజ్ సమయంలో తారక్ మరింత హంగామా చేస్తాడు? అందులో ఎలాంటి డౌట్ లేదు. ఇది అతడి సోలో పాన్ ఇండియా సినిమా కాబట్టి మరింత శ్రద్ధగా ప్రచారంలో పాల్గొంటాడు. ఫ్యాన్స్ ని మరింత ఉత్సాహంతోనూ ఎంగేజ్ చేస్తాడు. ఇటీవలే స్వస్థలం కర్ణాకట వెళ్లిన సంగతి తెలిసిందే. అక్కడి దేవాలయాల ప్రదర్శనకు స్నేహితుడు రిషబ్ శెట్టి తో కలిసి వెళ్లాడు. ఆ ఫోటోలకు నెట్టింట మంచి రెస్పాన్స్ వచ్చింది. పనిలో పనిగా దేవర ప్రచారం బ్యాకెండ్ లో జరిగిపోయింది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com